# NS TELUGU ASTROLOGY

VEDIC ASTROLOGY - KP ASTROLOGY - NUMEROLOGY

Jyothish Visharad

## Narasimha Swamy (NS)

Vedic & KP Astrologer and Numerologist

Cell: 9652 47 5566

Website: www.nsteluguastrology.com

ARYAN®
Astrology Research Centre
Reg. No : 11/2021

www.aryanastrologyresearchcentre.com

Copyright © NS Telugu Astrology & Aryan Astrology Research Centre
All Rights Reserved

# అధ్యాయము –1

## డెస్టినీ – Destiny

1. డెస్టినీ స్థిరంగా ఉంటుంది . డెస్టినీ అంటే భవిష్యత్తు. దీనిని మార్చడము ఎవరి వల్ల కాదు. దీనిని మార్చడానికి ఎలాంటి పరిహారాలు లేవు. పరిహారాలు వున్నాయని ఎవరైనా అంటే వారు మనల్ని మోసం చేస్తున్నాడని అర్థము.

2. మనం చేస్తున్న పనులు – పరిహారాలు – అవి మనలోని ఆలోచనలను పాజిటివ్ గా చేస్తాయి. తద్వారా మనస్సు ప్రసాంతంగా ఉంటుంది. మన యొక్క దేస్తినిని మార్చలేవు.

3. పరిహారాలు చేస్తున్నప్పుడు భవిష్యతులో ఏదైనా మంచి సంఘటన జరిగినప్పుడు మనం పరిహారాలు చేయడం వలెనే అనుకుంటాము. వాస్తవానికి జాతకము ప్రకారము ఆ సంఘటన జరుగుతుంది కాబ్బట్ జరిగింది అని గ్రహించాలి. పరిహారాలు కేవలము మనశాంతిని మాత్రమే ఇస్తాయి.

4. కొందరు యాగాలు చేస్తారు. అది కూడా వారి జాతక చక్రములో యాగాలు చేస్తారని వుంటుంది కావున యాగాలు చేస్తారని గ్రహించాలి. కావున ఈ విషయాన్నీ గమనించగలరు.

## మరి ఎవ్వరికీ పని చేస్తాయి?

1. రాశి చక్రములో 1 నుండి 12 స్థానాలను ధర్మ, అర్థ, కామ, మోక్ష స్థానాలుగా 4 భాగాలుగా చేశారు. వీటిని చతుర్విధ పురషార్థములు అంటారు.

   1, 5, 9 - ధర్మ స్థానాలు

   2, 6, 10 - అర్థ స్థానాలు

   3, 7, 11 - కామ స్థానాలు

   4, 8, 12 - మోక్ష స్థానాలు

2. వీటిలో 1,5,9 - ధర్మ స్థానాలతోటి సిగ్నిఫికేసన్స్ వున్నప్పుడు మాత్రమే పరిహారాలు పని చేస్తాయి.

## మరి ఏ విదంగా సిగ్నిఫికేసన్స్ వుండాలి?

1. ఈ 1,5,9 – ధర్మ స్థానాలకు చెందిన అధిపతులతోటి మరియు నక్షత్రాధిపతులతోటి తప్పనిసరిగా 1,4,7,10 స్థానాలతోటి అలాగే 3,6,9,12 స్థానాలతోటి అలాగే 11 వ స్థానముతోటి సిగ్నిఫికేసన్స్ వున్నప్పుడు మాత్రమే పరిహారాలు ఖచ్చితంగా పని చేస్తాయి.

2. ఈ స్థానాలతోటి మాత్రమే ఎందుకు సిగ్నిఫికేసన్స్ వుండాలి అంటే –

1, 4, 7, 10 - బౌతిక స్థాయి ( **Physical** )

2, 5, 8, 11 - మానసిక స్థాయి ( **Mental** )

3, 6, 9, 12 - ఆద్యాత్మిక స్థాయి ( **Spiritual** )

3. ఇక్కడ 1, 4, 7, 10 - బౌతిక స్థాయి గురించి, 3, 6, 9, 12 - ఆద్యాత్మిక స్థాయి గురించి తెలియజేస్తునాయి. అలాగే మానసిక స్థాయికి చెందినా 11 వ స్థానాన్ని తీసుకున్నాము, ఈ స్థానము లాభాలు గురించి అలాగే స్నేహ బంధము గురించి తెలియజేస్తుంది.

4. కావున ఈ స్థానాలతోటి సిగ్నిఫికేసన్స్ వున్నప్పుడు మాత్రమే పరిహారాలు పని చేస్తాయని ఏ మాత్రమూ సందేహము లేకుండా చెప్పగలను.

5. ఈ విదంగా సిగ్నిఫికేసన్స్ అందరి జాతకాలలో వుండవు. కేవలము వందలో ఒక శాతము జతకలలో మాత్రమే ఈ సిగ్నిఫికేసన్స్ఉంటాయి. మిగత వారికీ పరిహారాలు కేవలము మానసికంగా మనశాంతిని మాత్రమే ఇస్తాయి. ఈ విషయాన్ని గమనించగలరు.

# జ్యోతిష్యము – ప్రధానమైన నియమాలు

## Main Governance of Planets

- సూర్య – ఆత్మ
- చంద్ర – మనస్సు ( Mind)
- కుజ – బలము ( Strenth)
- బుధ – తెలివి, మాట్లాడుట (Supreme Intelligence)

- గురు – జ్ఞానము , ఆనందము ,
- శుక్ర – వీర్యము, అండము (Sprem & Egg)
- శని – బాధ, Ideal Actions
- రాహు - అసూయా, తప్పు
- కేతు – కర్మ , నిజము

## 120 సంవత్సరాల వింశోత్తరి దశ కాలము కేతు గ్రహము నుండి మొదలవుతుంది.

1. కేతు కర్మ , - 7years
2. తరువాత శుక్ర – Physical Existance – Sperm & Egg – 20 years
3. తరువాత సూర్య – ఆత్మ – **karaka of Soul – itself to the fertilizes Egg.** 6 years
4. తరువాత చంద్ర – మనస్సు. **After soul, mind will come** 10 years
5. తరువాత కుజ – బలము – Strenth – **Formation of body. – 7 years**
6. తరువాత రాహు – ఎలాగు physical body Formation తరువాత....అసూయా , కోపము, ఈర్ష్య ఉంటాయి – 18 years
7. తరువాత గురు – తప్పులు చేసిన తరువాత ఆత్మ మరియు మనస్సు ఆలోచిస్తుంది ...ఈ ఆలోచనల ద్వారానే ఆనందము వస్తుంది – 16 years
8. తరువాత శని – Ideal Actions - సరైన ఆలోచనలను ఇస్తుంది – 19 years
9. తరువాత బుధ – Supreme Intelligence – కాబ్బట్టి ఈ గ్రహము దశ చివరిలో వుంటుంది.

## రూల్-1

రాశి చక్రము చూడగానే ప్రధానంగా గ్రహించాల్సిన విషయము కేతు గ్రహము నుండి బుధ గ్రహాల వరకు వరుస క్రమములో గ్రహాల యొక్క స్థితి గతులు వుంటే ఆది కూడా స్థానాలను బట్టి వుంటే , ఆ జాతకుడి యొక్క జాతకము బాగుందని అర్థము. బాగుందని 100% ఖచ్చితంగా చెప్పవచ్చు.

రాహు, సూర్య, బుధ మరియు శుక్ర గ్రహాలు తప్ప మిగత గ్రహాలు కేతు గ్రహము నుండి అనగా -

కేతు – శుక్ర – సూర్య – (బుధ) – చంద్ర – కుజ – గురు – శని – రాహు

## రూల్ -2 : ఏ లగ్నమైన సరే గ్రహాల యొక్క best positions

- సూర్య - Best Place - 11th House
- చంద్ర - Best Place - 3rd,4th,5th Houses
- కుజ - Best Place - 2nd House
- బుధ - Best Place - 9th and 12th Houses
- గురు - Best Place - 1st House
- శుక్ర - Best Place - 1st House
- శని - Best Place - 11th House
- రాహు - Best Place - 6th House
- కేతు - Best Place - 12th House

**నోట్ :** ఏ లగ్నమైతే – ఆ లగ్నాధిపతికి 7వ స్థానము హాని కలిగించే స్థానము (Detriment House). అంటే లగ్నాధిపతి 7వ స్థానములో ఉంటె మంచి పలితాలను ఇవ్వడు.

అప్పుడు రాశి చక్రములోని మిగత గ్రహాల యొక్క డిగ్రీలను, దృష్టులను బట్టి ఆ గ్రహము ఎంతవరకు పలితాలను ఇస్తాడు అనే విషయాన్ని గ్రహించాలి.

ఈ ప్రధానమైన విషయము గురించి రాశి చక్రము వీశ్లేషణ చేసేటప్పుడు వివరిస్తాను.

## రూల్ - 3

బర్త్ చార్ట్ ను  వీశ్లేషణ చేసే ముందు లగ్నము బలంగా వుందో లేదో తెలుసుకోవాలి.

1. **Strong Lagna :** 2,3,6,9,10,11 స్థానాలతో సంబందము వుంటే లగ్నము బలంగా వుంది అని అర్ధము. భాధక స్థానాలతో ఏ మాత్రమూ  సిగ్నిఫికేసన్స్ ఉండకూడదు

2. **Weak Lagna :** 8, 12 స్థానాలతో మరియు భాధక స్థానాలతో సిగ్నిఫికేసన్స్ ఉంటె లగ్నము బలహీనంగా వుంది అని అర్తము

3. **Very Strong Lagna Lord :** 2,3,4, 9,10, 11 స్థానాలతో సిగ్నిఫికేసన్స్ ఉంటె లగ్నాధిపతి బలంగా వుంది అని అర్తము

4. **Very Weak Lagna Lord :** 8,12 స్థానాలతో సిగ్నిఫికేసన్స్ ఉండి, అలాగే 8,12 స్థానాధిపతులకు చెందన నక్షత్రాలలో ఉంటె - లగ్నాధిపతి బలహీనంగా  వుంది అని అర్తము

ఒకవేళ లగ్నము చర రాశిలో పడితే  11 వ స్థానము – బాదక స్థానము

ఒకవేళ లగ్నము స్థిర రాశిలో పడితే 9 వ స్థానము – బాదక స్థానము

ఒకవేళ లగ్నము ద్విస్వభావ రాశిలో పడితే 7 వ స్థానము – బాదక స్థానము

**చర రాశులు : మేష, కర్కాటక , తులా ,మకర రాశులు**

**స్థిర రాశులు : వృషభ, సింహ, వృచ్చిక, కుంభ రాశులు**

**ద్విస్వభావ రాశులు; మిథున, కన్యా, ధనస్సు, మీనా రాశులు**

**ఇలాగే ప్రతి స్థానం పైన ఇవ్వబడిన రూల్ ప్రకారము బలంగా వుందా లేదా చూడాలి.**

**అలాగే 3వ అధ్యాయములో వివరించిన డిగ్రీలను కూడా పరిగణలోకి తీసుకుని Orb ప్రకారము చూడాలి.**

# అధ్యాయము – 2

## గ్రహ కారకత్వాలు

### 1. సూర్య గ్రహము

తండ్రి, మొదటి సంతానము (కొడుకు), మామగారు, ఇంట్లో పెద్దవాడు, కలలు (Dreams), కోరికలు, Adminstrative Skiils, ఉహా, ఒక వ్యక్తి యొక్క అంచనాలు,
నిరంతరంగా జరిగే సంఘటనలు, గతములో జరిగిన ఫైనాన్సియల్ మేటర్స్, రాజకీయాలు, గవర్నమెంట్కు సంబంధించిన విషయాలు, కన్ను, ఎముకలు, వెన్నుముక, గుండె

### 2. చంద్ర గ్రహము

తల్లి, అత్తమ్మ, ముసలమ్మా, మెదడు, బయం, ప్రయత్నం, మార్పు, మార్పులు జరగడం, భావోద్వేగం, మానసిక సమస్యలు, జీవిత బాగస్వామి మిద ఆసక్తి చూపడం, గర్భాశయం, గాయాలు, అలసిపోయిన ఫీలింగ్

### 3. కుజ గ్రహము

సోదరుడు (ఆడవాళ్లకు), భర్త, భావ, తండ్రి తరము యొక్క మగవాళ్ళు, ధైర్యం, ఇల్లు, బిల్డింగ్స్, వహనాలు, వ్యవసాయం, శక్తి, చరుకుదనం

## 4. బుధ గ్రహము

చిన్న చెల్లి, ఎడ్యుకేషన్, ప్రేమ కలగడము,ప్రేమికుడు, ప్రేమికురాలు, మేనమామ, స్నేహితులు, డాకుమెంట్స్, అలవాట్లు, వ్యాపార విషయాలు, బ్యాంకు లోన్స్
అర్థం చేసుకోవడం, విచారకరమైన అనుభూతిని చూపించే వైఖరి అలాగే దాచుకోవడం, జ్యోతిష్యము నేర్చుకోవడం, ముఖములో సొగసు (Elegant Apperaance)
కమ్యూనికేషన్ స్కిల్స్ ,హ్యాండ్ రైటింగ్, మధ్యవర్తిగా, ఇరుగుపొరుగు వారిగా
జనరల్ నాలెడ్జి, సోషల్ నాలెడ్జి. ఇంగిత జ్ఞానము.
బుధుడు స్త్రీ గ్రహముతో కలిస్తే స్త్రీ గ్రహముగాను, పురుష గ్రహముతో కలిస్తే పురుష గ్రహముగా ఉంటుంది.
శరీర భాగాలపై జ్ఞానం నాలుక, నరాలు, శ్వాస

## 5. గురు గ్రహము

పిల్లలు, పిల్లల పుట్టుక, పిల్లల సంక్షేమం, పిల్లల భవిష్యత్తు, ఇంట్లో గౌరవము ఉంటుంది, సామాజిక గుర్తింపు(Social Reccgnition), వివాహం తరువాత సెక్యూరిటీ, ఆలయ ఉద్యోగాలు, Influence, వివాహము ద్వార వచ్చే సంతోషం,
జోతిష్య వృత్తి, సంపాదన బాగుటుంది(More Wealth), డబ్బు పొదుపు,
పెద్దల ఆశీర్వాదం, కుటుంబ దేవత యొక్క దీవెనలు, గౌరవప్రదమైన ప్రదర్శన (honorable appearance),
మెదడు, లివర్, పొట్ట, జననేంద్రియ పార్ట్ (Genital Part)

## 6. శుక్ర గ్రహము

ఆంటీ (Father or Mother elder or younger sisters), భార్య, మొదటి కూతురు, అక్క, వివాహము, పెళ్ళిలో సంతోషము, పెళ్లి కోసము ఎక్కువగా ఖర్చు చేయడము, శుభ కార్యాలు, వినోదాలు, కళ ప్రదర్శనలు,

ఇచ్చిన డబ్బు, స్వీకరించబోయే డబ్బు, కోరికలు నెరవేరడం, పొదుపులు, ఆభరణాలు, అందమైన ప్రదర్శన, చర్మం రంగులో మార్పు, మానవ బాడీ గ్రంథులు, కిడ్నీ సమస్యలు

### 7. శని గ్రహము

చిన్న నాన్న (Father younger Brother), నమ్మకం, లోపం,స్తోమతకు తగ్గ ఉద్యోగం, జాతకుడి జన్మ స్థలం, ఇంటి దేవత, కుటుంబ దేవత యొక్క దీవెనలు, తీర్చలేని అప్పులు, జీవితకాలం, దీర్ఘాయువు భయం ( Fear of Longevity), దీర్ఘకాలిక వ్యాధులు, కష్టాలు, ఆలస్యము జరగడం, కర్మ, అంద వికారము, కాళ్ళు, పంటి సమస్యలు, ఎముకలు, ఎముకలు విరుగుట, మానసిక సమస్యలు, మలబద్ధకం.

### 8. రాహు గ్రహము

(తండి తరుపు పూర్వీకులు, వివాహంలో సమస్యలు, ప్రతికూల ఆలోచనలు, మరణ భయం, వివాహం కోసం చెప్పిన అబద్ధాలు, వేరు కావడం , వివాహ సమయములో దోపిడీ, కోర్టు కేసులు, వివాహం చేసుకోవాలనే కోరిక ఉండదు, అసంతృప్తి, నిజాయితీ లేని మాటలు, నిస్సహాయ స్థితి.
స్కానింగ్, x-ray ద్వార రోగం ఏమిటనేది తెలుస్తుంది. అత్యంత ఖరీదైన వైధ్యం ఉంటుంది, black magic

### 9. కేతు గ్రహము

మనమామ తరుపు పూర్వీకులు, కోర్ట్ కేసులు, ఒంటరితనము, వివాహము కోసం ఎదురు చూడడం, వివాహానికి సంబంధించిన కోర్ట్ కేసులు, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారుతున్న భ్రమలో ఉంటారు,
ఒక రకమైన ఘర్షణ,మాటల భయం (Fear in speech), Spiritual Appeareance, ద్యానము, మంత్రం,
స్కానింగ్, x-ray ద్వార రోగం ఏమిటనేది తెలుస్తుంది. అత్యంత ఖరీదైన వైధ్యం ఉంటుంది.

రాహు, కేతు గ్రహాలతో సిగ్నిఫికేసన్స్ లేకుండా వుంటే వివాహములో ఎలాంటి సమస్యలు ఉండవు.

# భావ కారకత్వాలు

## 1వ భావము – కారకత్వాలు

ఇది ఎప్పటికీ మార్చలేని సంబంధాలు లేదా స్థానికులతో ఉన్న కనెక్షన్ల గురించి సూచిస్తుంది. వారు తండ్రి, తల్లి, గ్రాండ్ పేరెంట్స్, తోబుట్టువులు, జన్మ స్థలం మరియు కుటుంబ దేవత.

ఆత్మ, శరీరం, రూపు,రంగు మరియు నైపుణ్యాల గురించి తెలియజేస్తుంది.

మానవ శరీరంలో ఇది తలని సూచిస్తుంది

## 2వ భావము – కారకత్వాలు

ఇది కుటుంబం గురించి సూచిస్తుంది,

సంపద స్థానం, విద్య, ప్రసంగం, ఆహారం, కుడి కన్ను, కుటుంబంలో కొత్త సభ్యుని చేర్చుకోవడం, ఇంటికి బంధువుల రాక, ఏదైనా పొందడం, లేఖల స్వీకరణ, బంగారు నగలు మరియు ఊహించని సహాయాలు ఈ రెండవ భావం నుండి తెలుసుకోవచ్చు.

మానవ శరీరంలో ఇది ముఖం సూచిస్తుంది

## 3వ భావము – కారకత్వాలు

ఇది ధైర్యం, శక్తి, ప్రయత్నాలు, చిన్న తోబుట్టువుల గురించి తెలియజేస్తుంది.

ఈ 3భావం ద్వారా – తను మరియు తన తోబుట్టువుల ధైర్య సాహసాల గురించి గుణాల గురించి తెలియజేస్తుంది.

కుడి చెవి, భుజం, ఇంటి అమ్మకం, భూమి అమ్మకం, ఆహ్లాదకరమైన ఆనందం, సమాచారం, తల్లి వైద్య ఖర్చులు, సానుభూతి స్వభావం, పూర్వీకులకు రుణపడి, మత భేదం మరియు కలలు(Dreams).

మానవ శరీరంలో ఇది మెడను (Neck) సూచిస్తుంది

## 4వ భావము – కారకత్వాలు

ఈ భావం తల్లి మరియు సుఖాల గురించి సూచిస్తుంది.

జాతకుడు జీవితంలో సాధించిన వ్యవసాయ భూములు, సుఖాలను తెలియజేస్తుంది.

రెండవ వివాహం, సంబంధాల ఆనందాలు, ఉత్పత్తి ఆధారిత వృత్తులు, ఇల్లు, భూమి, ప్రాథమిక విద్య, ఒకరి క్రమశిక్షణ, గుండె, బంధువులు మరియు వ్యవసాయ భూమి.

మానవ శరీరంలో ఇది చాతి భాగాన్ని (chest) సూచిస్తుంది.

## 5వ భావము – కారకత్వాలు

ఈ భావం పిల్లల గురించి, గత జన్మ యొక్క మంచి పనులను తెలియజేస్తుంది.

కీర్తి మరియు గంభీరమైన స్వభావం, మనస్సు, సహాయాలు, ఆనందం, పిల్లల అదృష్టం, ముత్తాత, మంత్రాల ఉపన్యాసం, మేన మామ, జ్ఞానం, దేవుని ఆశీర్వాదం, కుటుంబ దేవత, నైపుణ్యం, కోరిక, భవిష్యత్తు, రీగల్ స్థితి , సాధువుగా మారడం, వేదాలు జపించడం, ప్లేయింగ్ కార్డు ద్వార సంపాదన , గుర్రపు పందెం, జూదం, పుస్తకాలు రాయడం ద్వారా లాభం

మానవ శరీరంలో ఇది పొట్ట భాగాన్ని సూచిస్తుంది.

## 6వ భావము – కారకత్వాలు

ఈ భావం వ్యాధులు, అప్పులు, శత్రువులు మరియు వివాహ జీవితం నుండి వేరుచేయడం గురించి సూచిస్తుంది.

చెడు సంఘటనలు, కోర్టు కేసు, మతిమరుపు, ఆకలి, దాహం, ప్రమాదం, జైలు శిక్ష, నేర వ్యవహారం, దొంగ తనం, దోపిడీ ద్వార నష్ట పోవడం, చిన్న ఉద్యోగం (Labor Job), షాకింగ్ సంఘటనలు

మానవ శరీరంలో ఇది ఉదరం-పొత్తి కడుపు -Abdomen భాగాన్నిసూచిస్తుంది.

## 7వ భావము – కారకత్వాలు

ఈ భావం భాగస్వామి మరియు వివాహం గురించి సూచిస్తుంది.

మానవ శరీరంలో ఇది ఉదరం-పొత్తి కడుపు -Abdomen భాగాన్నిసూచిస్తుంది.

మగ చార్టులో - ఇది భార్యను, ఆడ చార్టులో - భర్తను సూచిస్తుంది, ఇది వివాహం కోసం సమాజం ఇచ్చిన గుర్తింపు గురించి కూడా సూచిస్తుంది

కామం, ఆహ్లాదకరమైన ఆనందం, భాగస్వామ్య వ్యాపారం, వ్యాపార భాగస్వామి, స్నేహబంధాలలో గొడవలు, ప్రయాణాలు.

మానవ శరీరంలో ఇది నడుము భాగాన్నిసూచిస్తుంది.

## 8వ భావము – కారకత్వాలు

ఈ భావం మంగళ సూత్రం మరియు దీర్ఘాయువు గురించి సూచిస్తుంది.

ఇతరల డబ్బు, కట్నం, లాటరీ, నిధి, సంకల్పం, జీవిత బీమా వంటి ద్వారా ఉహించని సంపద పొందడం.అవమానాలు, ప్రాణానికి ప్రమాదం, జననేంద్రియ భాగాలకు సంబంధించిన ఇబ్బందులు, బానిసత్వం, ఖైదు, అప్పుల వల్ల భాధలు, ఒంటరితనం, తగ్గని వ్యాధి మరియు సోమరితనం

ఆశ్రయంగా జీవించడం, ఎయిడ్స్ వ్యాధి, వెనిరియల్ వ్యాధి, అకాల మరణం, హింసించడం,

స్త్రీ చార్టులో - మంగళ సూత్రం – వేరేవారితో సహజీవనం / ఒకరితో పారిపోవటం

మానవ శరీరంలో ఈ భావం . జననేంద్రియ, గర్భాశయం మరియు మల – సూచిస్తుంది.

## 9వ భావము – కారకత్వాలు

ఈ భావం పూర్వీకులు మరియు అదృష్టం గురించి సూచిస్తుంది.

పరిపాలన, ఉన్నత విద్య,గత జన్మలో పూర్వీకుల మంచి పనుల గురించి,, తండ్రి పరిస్థితి లేదా స్థితి, జాతకుడికి అనుకూలమైన పరిస్థితిగురించి, పూర్వీకుల ద్వారా వచ్చే ఆస్తి గురించి.

ఇల్లు / అగ్ని ఆచారాలు, పూర్వీకులు, కులం, మతం, నౌకాయానం, వేద జ్ఞానం, సుదీర్ఘ ప్రయాణం, తీర్థయాత్ర, ఉపాధ్యాయుడు / గురువు, దేవాలయాలలో సేవ, ఆధ్యాత్మిక జ్ఞానం

మానవ శరీరంలో ఈ భావం తొడలను సూచిస్తుంది.

## 10వ భావము – కారకత్వాలు

ఈ భావం కర్మ, వృత్తి మరియు ఉద్యోగాల గురించి తెలియజేస్తుంది.

తగిన ఆర్థిక ఆదాయంతో కూడిన ఉద్యోగం, విదేశీ దేశం నుండి డబ్బు, వివాహ జీవితం నుండి వేరు, అధికారిక ఉద్యోగానికి మంచి అవకాశం.

ఇంటి సంప్రదాయాలు, తండ్రి చేసిన పాపాలను తొలగించడం, గవర్నమెంట్ జాబ్, మంత్రం జపించడం.

మానవ శరీరంలో ఈ భావం మోకాళ్ళు సూచిస్తుంది.

## 11వ భావము – కారకత్వాలు

ఈ భావం పెద్ద సోదరీమణులు /సోదరులు మరియు లాభాల గురించి సూచిస్తుంది.

కోరికలు, పోస్ట్ (గాడ్యుయేషన్, పిహెచ్‌డి, స్నేహితులు, వృత్తుల నుండి మరియు ఇతర మార్గాల నుండి లాభాలు, ఆస్తి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడం, లేఖ సమాచార మార్పిడి ద్వారా ప్రయోజనాలు.

మానవ శరీరంలో ఈ భావం ఎడమ చెవి మరియు చీలమండలు సూచిస్తుంది.

## 12వ భావము – కారకత్వాలు

ఈ భావం ఖర్చు, నిద్ర, పడక సుఖాల గురించి సూచిస్తుంది.

నౌకాయానం, విదేశీ ప్రయాణం, సంభోగం, తరువాతి తరం, జ్ఞానోదయం, దైవిక నివాసం, ఆత్మహత్య, కుల మార్పిడి, విదేశీ జీవితం, ఖైదు, వైద్యం కోసం హాస్పిటల్లో చేరడం,

మానసిక ఉద్రిక్తతలు, నిశ్శబ్దం, ఒంటరితనం, పేదరికం.

తెలియని ప్రదేశాలు మరియు ఆసుపత్రులు / ప్రయోగశాలలు

మానవ శరీరంలో ఈ భావం ఎడమ కన్ను, పాదాలు రక్తం - సూచిస్తుంది.

## House సహజ కరక గ్రహాలు – Significations

| House | |
|---|---|
| 1 | : సూర్య |
| 2 | : గురు |
| 3 | : కుజ |

4 : చంద్ర
5 : గురు
6 : కుజ, శని
7 : శుక్ర,
8 : శని
9 : సూర్య, శని
10 : సూర్య, బుధ, గురు, శని
11 : గురు,
12 : శని

# లగ్నాలు – యోగ కారక గ్రహాలు

- **మేష లగ్నము :** యోగ కారక గ్రహము – గురు
  సూర్య & కుజ గ్రహాలు – శుభ గ్రహాలు
  శని, బుధ,శుక్ర గ్రహాలు చెడు పలితాలను ఇస్తాయి.

- **వృషభ లగ్నము :** యోగ కారక గ్రహము – శని
  బుధ,శుక్ర గ్రహాలు – శుభ గ్రహాలు
  గురు,సూర్య,చెంద్ర గ్రహాలు చెడు పలితాలను ఇస్తాయి

- **మిథున లగ్నము :** యోగ కారక గ్రహము – శుక్ర
  శుక్ర,శని గ్రహాల కలయిక మరియు బుద,శని గ్రహాల కాలయిక ఇంకా మంచిది

కుజ,గురు గ్రహాలు చెడు పలితాలను ఇస్తాయి

- **కర్కాటక లగ్నము:** యోగ కారక గ్రహము – కుజ
  సూర్య, గురు గ్రహాలు శుభా గ్రహాలు
  శుక్ర, బుద గ్రహాలు ఆశుభ గ్రహాలు

- **సింహ లగ్నము :** యోగ కారక గ్రహము – కుజ
  గురు శుభ గ్రహము
  శని బుధ గ్రహాలు - ఆశుభ గ్రహాలు

- **కన్యా లగ్నము:** యోగ కారక గ్రహము – శుక్ర
  బుధ,శని – శుభ గ్రహాలు
  కుజ, చంద్ర ఆశుభ గ్రహాలుఆశుభ గ్రహాలు

- **తులా లగ్నము:** యోగ కారక గ్రహము – శని
  బుద,శుక్ర – శుభ గ్రహాలు
  సూర్య కుజ ఆశుభ గ్రహాలు

- **వృచ్చిక లగ్నము :** యోగ కారక గ్రహము – గురు
  సూర్య చెంద్ర శుభ గ్రహాలు
  శుక్ర ఆశుభ గ్రహము

- **ధనస్సు లగ్నము :** యోగ కారక గ్రహము: కుజ , గురు
  సూర్య శుభ గ్రహము
  శుక్ర ఆశుభ గ్రహము

- **మకర లగ్నము :** యోగ కారక గ్రహము – శుక్ర
  బుధ,శని శుభ గ్రహాలు
  సూర్య,చంద్ర ఆశుభ గ్రహాలు

❖ కుంభ లగ్నము : యోగ కారక గ్రహము: శుక్ర
బుధ,శని శుభ గ్రహాలు
చంద్ర ఆశుభ గ్రహము

❖ మీనా లగ్నము : యోగ కారక గ్రహము : చంద్ర,కుజ
కుజ గ్రహముతో చంద్ర గురు గ్రహాల కలయిక మంచిది
శని, బుద, శుక్ర గ్రహాలు ఆశుభ గ్రహాలు

## భాధక స్థానాలు – మారక స్థానాలు

❖ చర రాశులు : మేష, కర్కాటక, తుల, మకర - 11 వ స్థానము భాధక స్థానము
❖ స్థిర రాశులు : వృషభ, సింహ, వృచ్చిక, కుంభ – 9 వ స్థానము భాధక స్థానము
❖ ద్విస్వభావ రాశులు : మిథున, కన్య, ధనస్సు, మీనా – 7 వ స్థానము భాధక స్థానము
❖ ప్రతి లగ్నానికి 2,7 స్థానాలు మారక స్థానాలు.

చర రాశులు లగ్నం అయినప్పుడు –

- 11వ స్థానాధిపతి మరియు 11వ స్థానములో ఉన్న గ్రహాలు – పలితాలు అనుకూలంగా ఉండవు - Create Unfavorable Results

స్థిర రాశులు లగ్నం అయినప్పుడు –

- 9వ స్థానాధిపతి మరియు 9వ స్థానములో ఉన్న గ్రహాలు – పలితాలు అనుకూలంగా ఉండవు - Create Unfavorable Results

ద్విస్వభావ రాశులు లగ్నం అయినప్పుడు –

- 7వ స్థానాధిపతి మరియు 7వ స్థానములో ఉన్న గ్రహాలు – పలితాలు అనుకూలంగా ఉండవు - Create Unfavorable Results.

**భాధక మరియు మారక స్థానాధిపతులు – చెడు పలితాలను ఇవ్వడములో ముందుటాయి. ఈ గ్రహాలు మృతువును కూడా ఇస్తాయి. కావున వీటి గురించిసరైన పద్ధతిలో వీశ్లేషణ చేసి ప్రీడిక్షన్ ఇవ్వాలి.**

- **నోట్ : ఏ  లగ్నమైన – గ్రహాలు మంచి స్థానాలలో వుంటే చెడు పలితాలను ఇచ్చే గ్రహాలు కూడా మంచి పలితాలను ఇస్తాయి.**

- **భాధక మరియు  మారక స్థానాలు - లగ్నము ప్రకారము మంచి స్థానాలలో వుంటే మంచి పలితాలను ఇస్తాయి.**

- **గ్రహ కారకాలు లగ్నాని బట్టి ఆ స్థానాలకు చెందిన కారక గ్రహాల తోటి మంచి సిగ్నిఫికేసన్స్ వుంటే మంచిది . ఆ గ్రహాలు యోగ కారక గ్రహలైతే మరి మంచిది. అంటే ఆ స్థానానికి అలాగే ఆ గ్రహానికి సంబందించిన పలితాలు 100% జరుగుతాయి.**

# అధ్యాయము – 3

# Degrees – డిగ్రీలు

ఈ అధ్యాయములో – ఉచ్చ, నీచ, మూల త్రికోణ మరియు స్వంత రాశి డిగ్రీల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడము జరిగింది.

## ఉచ్చ నీచ స్థాన డిగ్రీలు

| గ్రహము –రాశి | ఉచ్చ | గ్రహము – రాశి | నీచ |
|---|---|---|---|
| సూర్య – మేష | 0 to 10 Degrees | సూర్య తులా | 0 to 10 Degrees |
| చంద్ర –వృషభ | 0 to 03 Degrees | చంద్ర – వృచ్చిక | 0 to 03 Degrees |
| కుజ – మకర | 0 to 28 Degrees | కుజ – కర్కాటక | 0 to 28 Degrees |
| బుద – కన్యా | 0 to 15 Degrees | బుధ – మీనా | 0 to 15 Degrees |
| గురు – కర్కాటక | 0 to 05 Degrees | గురు – మకర | 0 to 05 Degrees |
| శుక్ర – మీనా | 0 to 27 Degrees | శుక్ర – కన్యా | 0 to 27 Degrees |
| శని – తులా | 0 to 20 Degrees | శని – మేష | 0 to 20 Degrees |
| రాహు – వృషభ | 0 to 20 Degrees | రాహు – వృచ్చిక | 0 to 20 Degrees |
| కేతు – వృచ్చిక | 0 to 20 Degrees | రాహు – వృషభ | 0 to 20 Degrees |

1. ఉచ్చ స్థానములో ఉన్న డిగ్రీలు – మొదటి ప్రాముఖ్యతనివ్వాలి.

2. మూల త్రికోణ డిగ్రీలు – రెండవ ప్రాముఖ్యతనివ్వాలి

3. స్వంత రాశి  డిగ్రీలు – మూడవ (పాముఖ్యతనివ్వాలి

4. నీచ  స్థానములో ఉన్న డిగ్రీలు – చివరి ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి.

రాశి చక్రములో గ్రహాలు ఏ ఏ డిగ్రీలులో ఉన్నాయే సరైన పద్ధతిలో అర్థము  చేసుకోగలిగితే – ఆ గ్రహాల యొక్క బలం తెలుస్తుంది. అప్పుడు ఆ గ్రహము ఆ స్థానానికి మంచి పలితాలను ఇస్తుందని అర్థం అవుతుంది.

1. సహజంగా గ్రహాలు, స్థానాల యొక్క డిగ్రీలు 12 డిగ్రీలు నుండి 18 డీగ్రీల మద్య వుంటే మంచిది.

2. ఉదాహరణకు శుక్ర గ్రహము మీనా రాశిలో మొదటి 0 డిగ్రీల నుండి 27 డిగ్రీల వరకు ఉచ్చ స్థానము కాబ్బటి – ఈ డిగ్రీలు కూడా 12 డిగ్రీల నుండి 18 డిగ్రీల మద్య వుంటే మరి మరి మంచిదని గ్రహించాలి.

3. మరొక ఉదాహరణ: చంద్ర గ్రహము వృషభ రాశిలో మొదటి 3 డీగ్రీల వరకు ఉచ్చ స్థానము. ఒకవేళ ఈ గ్రహము ఉచ్చ స్థానము డీగ్రీలలో కాకుండా 12 డేగీల ల నుండి 18 డీగీల మద్యన వుంది అనుకోండి, అప్పుడు మొదటి  ప్రాముఖ్యత 12 డీగ్రీల నుండి 18 డిగ్రీలలో పడిన గ్రహానికి ఇవ్వాలి. ఎందుకంటె

ఈ డీగ్రీలు చంద్ర గ్రహానికి చెందిన రోహిణి నక్షత్రనికి చెందిన డీగ్రీలు. అంటే స్వంత నక్షత్రానికి చెందిన డీగ్రీలు. ఈ డీగీలలో ఉంటె చంద్ర గ్రహానికి ప్రత్యేక గుర్తింపు – **Positinal Status** వస్తుంది.

4. రోహిణి వృషభములో 10 డిగ్రీల నుండి 23.20 డిగ్రీల వరకు వుంటుంది. ఒకవేళ 18 డిగ్రీల తరువాత పడిందనుకోండి అప్పుడు మొదటి ప్రాముఖ్యత ఉచ్ఛ స్థాన డిగ్రీలకు ఇవ్వాలి.

5. ఇదే పద్ధతిలో అన్ని గ్రహాల యొక్క డిగ్రీలును చూసుకోవాలి.

## మూల త్రికోణ డిగ్రీలు మరియు స్వంత రాశి యొక్క డిగ్రీలు

1. సూర్య – సింహ రాశిలో మొదటి 0 to 20 డిగ్రీల వరకు మూల త్రికోణ డిగ్రీలు. తరువాత 20 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డిగ్రీలు.

2. చంద్ర – వృషభ రాశిలో మొదటి 0 to 27 మూల డిగ్రీల వరకు మూల త్రికోణ డిగ్రీలు. తరువాత కర్కాటక రాశి మొత్తం 30 డిగ్రీలు స్వంత రాశి డిగ్రీలు.

3. కుజ – మేష రాశిలో 0 to12 డిగ్రీల వరకు మూల త్రికోణ డిగ్రీలు. తరువాత 12 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డిగ్రీలు. తరువాత వృచ్చిక రాశి మొత్తం స్వంత రాశి డిగ్రీలు.

4. బుధ – కన్యా రాశిలో 15 to 20 డిగ్రీల వరకు మూల త్రికోణ డిగ్రీలు. తరువాత 20 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డీగ్రీలు.

5. గురు – ధనస్సు రాశిలో మొదటి 0 to10 డిగ్రీలవరకు మూల త్రికోణ డిగ్రీలు. తరువాత 10 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డిగ్రీలు.
   తరువాత మీనా రాశిలో 0 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డిగ్రీలు.

6. శుక్ర – తులా రాశిలో మొదటి 0 to15 డిగ్రీల వరకు మూల త్రికోణ డిగ్రీలు.
   తరువాత 15 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డిగ్రీలు
   తరువాత వృషభ రాశిలో మొత్తం 30 డిగ్రీలు స్వంత రాశి డిగ్రీలు.

7. శని – కుంభ రాశిలో 0 to 20 డిగ్రీల వరకు మూల త్రికోణ డిగ్రీలు.
   తరువాత 20 to 30 డిగ్రీల వరకు స్వంత రాశి డిగ్రీలు.
   తరువాత మకర రాశి మొత్తం 30 డిగ్రీలు స్వంత రాశి డిగ్రీలు.

8. రాహు – కుంభ రాశి మొత్తం 30 డిగ్రీలు మూల త్రికోణ డిగ్రీలు.
   తరువాత కన్య రాశి మొత్తం 30 డిగ్రీలు స్వంత రాశి డిగ్రీలు.

9. కేతు – సింహ రాశి మొత్తం 30 డిగ్రీలు మూల త్రికోణ డిగ్రీలు.
   తరువాత మీన రాశి మొత్తం 30 డిగ్రీలు స్వంత రాశి డిగ్రీలు.

## దృష్టులు

- ప్రతి గ్రహానికి 7వ దృష్టి ఉంటుంది.

- వేదిక్ ఆస్ట్రాలజీలో-
  కుజ గ్రహానికి అదనంగా 4,8 దృష్టులు ఉంటాయి
  గురు గ్రహానికి అదనంగా 5,9 దృష్టులు ఉంటాయి
  శని గ్రహానికి అదనంగా 3,10 దృష్టులు ఉంటాయి.
- ఉదారణకు ఏదైనా ఒక గ్రహం ఒక గ్రహాన్ని లేదా ఏదైనా ఒక స్థానాన్ని చూసినప్పుడు డిగ్రీలలో తేడా ఎంత ఉన్న పరిగణలోకి తీసుకోవచ్చు.

- అలాగే ప్రతి గ్రహానికి, రాహు కేతు గ్రహాలు తప్ప, మిగిలిన గ్రహాలకు **60 డిగ్రీల దృష్టి**
  **90 డిగ్రీలదృష్టి**
  అలాగే **120 డిగ్రీల దృష్టి** చాలా మంచిది.

- ఈ దృష్టులను **Westren Aspects** అంటారు.
  ఈ డిగ్రీల మధ్యా 5 డిగ్రీలతేడా ఉంటె 100% మంచి ఫలితాలు ఇస్తాయి. ORB ప్రకారం 8 డిగ్రీల తేడా ఉంటే పరిగణలోకి తీసుకోవచ్చు.
  **8 డిగ్రీలు** దాటితే తీసుకోకూడదు

- రాశి చక్రములో ఏదైనా గ్రహానికి 60 డీగ్రీల దూరములో మరొక గ్రహము వుంటే మంచి పలితాలు ఇస్తాయి. ఈ రెండు గ్రహాల మద్య డీగ్రీల యొక్క Orb 5 డీగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

- **ఉదాహరణ: ఇక్కడ ఒక రాశి చక్రం ఇవ్వడం జరిగింది గమనించగలరు**
  మేష లగ్నానికి గురు గ్రహము కర్కాటక రాశిలో 10 డీగ్రీలలో వుంది అనుకుందాము.

| | | | |
|---|---|---|---|
| | మేష<br>లగ్నం | | |
| | | | గురు 10 |
| | | | |
| | | | కన్య<br>శుక్ర 5 |

- అలాగే శుక్ర గ్రహము  కన్యా రాశిలో 5 డీగ్రీలలో ఉంది అనుకుందాము.

- కర్కాటక రాశిలో వున్నా గురు గ్రహము యొక్క డీగీల నుండి కన్యా రాశిలో వున్నా శుక్ర గ్రహము యొక్క డీగ్రీల వరకు 55 డీగ్రీలు అవుతున్నాయి. అంటే 60 డీగ్రీలకు - 5 డీగ్రీలు తక్కువగా ఉన్నాయి. అంటే  60 డీగ్రీలకు దగ్గరగా వుందని అర్థము. అంటే మంచి పలితాలను ఇస్తుంది.

- అలాగే గురు గ్రహము 10 డిగ్రీలలో వుంది అలాగే శుక్ర గ్రహము 5 డీగ్రీలలో వుంది. ఈ రెండు గ్రహాల యొక్క డిగ్రీల మధ్యా తేడా 5 డిగ్రీలు. అంటే Orb 5 డిగ్రీలు అని అర్థము. ఈ విదంగా Orb యొక్క డిగ్రీలు చాలా దగ్గరిగా వుంటే ఇంకా మంచిదని గ్రహించాలి .

- ఈ 60 డిగ్రీల దూరాన్ని Sextile అంటారు.

- అలాగే గ్రహాల మధ్యా 90 డిగ్రీలు తేడా వుంటే మంచి పలితాలను ఇస్తుంది. ఈ రెండు గ్రహాల మధ్య Orb 8 డిగ్రీలు ఉండాలి.
- ఈ 90 డిగ్రీల దూరాన్ని Square అంటారు.
- అలాగే 120 డిగ్రీల తేడా వుంటే ఈ గ్రహాలు కూడా మంచి పలితాలను ఇస్తుంది. ఈ రెండు గ్రహాల మధ్య Orb 7 డీగ్రీలు ఉండాలి.
- ఈ 120 డిగ్రీల దూరాన్ని Trine అంటారు.
- ఈ దృష్టులనే Westren Aspects అంటారు.




## Course Details

### 1. Advanced Techniques of Predictive KP Astrology

1. Education
2. Marriage – 1st & 2nd Marriage, Divorce, Love Marriage

3. Child Birth Astrology and Progeny Rules of Wife and Husband
4. Professions – Government Job or Private Job
5. Business Astrology
6. Financial Astrology
7. Abroad Astrology
8. Longevity
9. Basic Rules of Medical Astrology
10. Timing Of Events Using Vimshottari Dasha
11. Concept of Significators Method
12. How to Select Fruitful Significators
13. Horary Astrology
14. Ruling Planets
15. Important Degrees

## 2. Advanced Techniques of Predictive Numerology

- How to Calculate Solar Months
- Concept Of Solar Months
- Concept of Monthly Prediction

## 3. Birth Time RECTIFICATION Course

- Concept of Ruling Planets
- Easy method of Birth Time Rectification in KP Astrology
- Online and offline Intensive Teaching and Training with Timing of Events.
- Language: Telugu and English.